# గాలిమేడ

## శ్రీ అందే నారాయణస్వామి

గోపయ్య కుప్ప నూరుస్తున్నాడు. పది మంది కూలీలూ, తనూ, కలిసి వేకువఝామునుంచే పనిలో తగిలితే అప్పటికి పిడికట్ట కొట్టడం అయింది. ఒకరోజా! రెండు రోజులా! ఆరు మాసాల కష్టఫలితం అది. ఆ బల్లచెక్కలకింద రాలిన గింజల రాసిని చూసుకుని ప్రసవవేదన పడి పడి బిడ్డను చూసుకున్న తల్లిలా మురిసిపొయ్యాడు.

అన్నాలు తిని పిడికట్ట కొట్టిన వరిగడ్డి పనలన్నీ బంతితొక్కించడానికి కళ్ళంలో పరుస్తున్నారు. కూలీలను వుషారు చేస్తున్నాడు గోపయ్య. ఇంతలో తెల్లటి బట్టలూ, తెల్లటి నామాలూ ధరించి పద్మనాభయ్యగారు వచ్చారు. వెంట మోసుకు వచ్చిన కూలిమనిషి గోతాలకట్ట కిందికి దించాడు. పద్మనాభయ్యగారు పొలం కామందు. వారి పొలాన్నే గోపయ్య మక్తాకు చేస్తున్నాడు. పద్మనాభయ్యగారి రాక చూసి గోపయ్య చేతిలోపని వదిలి ఆయన దగ్గరకు వెళ్ళి గోతాలకట్ట అవతలకు జరిపి ఆసనం చేసి "కూచోండి" అని మర్యాద చేశాడు. ఎండగా వుండడంవల్ల పద్మనాభయ్యగారు గొడుగు వేసుకుని గోతాలకట్ట మీద ఆసీనులయ్యారు. పనలన్నీ కళ్ళంలో పర్చడం కాగా బదులు తెచ్చినవీ, తన సొంతం కలిపి పది పదిహేను పశువులకై బంతి కట్టి కళ్ళంమీద తిప్పుతున్నారు. దూరాన్నుంచి హొలేల్ గా అన్న కేకలు సన్నగా వినవస్తున్నవి. అవతలగ చేలకలుగుల్లో ఎవరో కుర్రాడు పీతలు పడుతున్నాడు. కొంచెం అవతల కయ్యదగ్గిర కొంగ నిలుచుంది. కయ్యొడ్డుమీది తుమ్మచెట్టుకు గిజిగాడు ముక్కుతో గూడు కట్టుకుంటున్నది.

నలువైపులా యెటుచూసినా కనుచూపు మేరఅన్నీ కాళీపొలాలు, ఆకాళీపొలాల్లో అక్కడక్కడ వరికుప్పలూ, దూరాన యెక్కడో ఒకటిరెండు పొలాల్లో కుప్ప నూరుస్తున్న ఛాయలూ కనిపిస్తున్నవి. పద్మనాభయ్యగారు గొడుగుకింద కూచుని అంతా తిలకిస్తున్నారు.

బంతి తొక్కించడం పూర్తి అయి, ధాన్యం తూర్పారపట్టేవరకు ప్రొద్దు వాటారింది. ధాన్యం కొలిచి గోతాలకు పట్టారు. పద్మనాభయ్యగారు తెచ్చిన గోతాలన్నీ ధాన్యంతో నిండిపోయినవి. ఎకరానికి పదమూడు బస్తాల కట్టుబడి. నాలుగు ఎకరాలకూ యాభైరెండు బస్తాలూ మూతులుకుట్టి బళ్ళ మీదికి యెత్తారు. గ్రామం అక్కడకు మైలుదూరం వుంటుంది. పద్మనాభయ్యగారు గొడుగు చంకన పెట్టుకుని బళ్ళవెంట వెళ్లిపొయ్యారు.

పసిబిడ్డను చంకన వేసుకుని వచ్చిన స్త్రీ ఒకతె, కుంటివాడొకడూ కనిపెట్టుకుని కూర్చున్న యిద్దరు బిచ్చగాళ్లకూ గోపయ్య చేటతో చెరికొసిని గింజలూ పెట్టాడు. యింతలో రైలుబండిని ప్లాటుఫారంమీద చూసిన ప్రాయాణీకుడిలా రొప్పుకుంటూ, రోజుకుంటూ, కోమటి గురవయ్య వచ్చాడు. గోపయ్య యీ కోమటిసెట్టి దగ్గిర లోగడ పొలంలో కలుపు తియ్యడానికి చేతిలో తడిలేక బజారు ధరకంటె తక్కువకు రెండుబస్తాలు పంట కళ్లాల్లో యిచ్చేటట్టు నిర్ణయించుకుని డబ్బు తెచ్చుకున్నాడు. గోపయ్య కోమటిసెట్టిని చూడగానే ఆ రెండు బస్తాలూ కొలిచి వప్పగించాడు. యిక కళ్ళంలో మిగిలిన గింజలు కొలవగా నాలుగు బస్తాలు అయినవి. చీకటి పడేటందుకు యెంతో వ్యవధి లేదు. ఆకాశంలో పక్షులు వరికంకులు ముక్కున కరుచుకుని గూళ్ళకు మళ్లినవి. గోపయ్య కూలీలకు కూలికింద తలో అడ్డెడుగింజలూ పెట్టి మిగిలిన గింజలూ పిడికట్ట కొట్టిన చెక్కలూ బండిమీద వేసుకుని యింటికి బయలుదేరాడు.

## 2

గోపయ్య యిల్లు చేరుకునేసరికి బాగా చీకటి పడ్డది. బండిమీదవి యింట్లో పడవేసి ఎడ్లను వదిలి, పాకలోకట్టివేసి, గంగడోళ్ళమీది జోరీగలు దులిపి, వాటిముందు మేతవేశాడు. భార్య వేడినీళ్ళు తెచ్చి బైటపెట్టగా గోపయ్యవెళ్లి స్నానంచేస్తూ "మాకోటమ్మ కూలి కెళ్లి యింకా రాలేదంటె ?" అని భార్యను అడిగాడు.

"రాక అక్కడేం చాస్తది ? యక్కడోబుర్ర కత చెప్తున్నారంట. పక్కింటామె పిలించింది. యెల్లిందిగామాలు. యవరికి తెలుసు ! యవరితో చెప్పింది !" అని సమాధానం చెప్పింది భార్య.

"యెందుకే అదంటే నువ్వట్టా కొరకొరలాడతావు ? దానికి మనకంటే యింకా యవరైనావున్నారా ?" అన్నాడు గోపయ్య యధాలాపంగా.

"మీ అప్పగారు మంచిదే, నేనే చెడ్డదాన్ని, యనకేసుకొచ్చేందుకు నాకెవరున్నారు ! మీరు మీరూ వకటి" అంటూ భార్య చఱ్ఱున లోపలికి వెళ్లింది.

కోటమ్మ గోపయ్యయింట పడివున్న వెధవాడపడుచు. నా మరదళ్లకు పడకపోవడంవల్ల కోటమ్మ కూలీనాలీ చేసుకుంటూ వాళ్ళయింట్లోనే ఒక చెంపకాచుకు తొంగుతూవున్నది.

గోపయ్య స్నానం చేసి భోజనం కానిచ్చి చుట్టకాల్చుకుంటూ వసారాలో కూర్చునేసరికి పక్కింటి రామసుబ్బయ్య వచ్చాడు. "రావే చిన్నయ్యా !" అంటూ గోపయ్య అంకెం తెచ్చి పరిచాడు. రామసుబ్బయ్యకు డెబ్భైయేళ్లు వుంటవి. యిప్పటికీ శనగలు నములగల దంతపుష్టి, మూడుపూటలా తిని అరాయించుకోగల జీర్ణశక్తి. పొలం వెళ్లి వ్యవసాయం చేస్తాడు. రాత్రి భోజనానంతరం ఒకచోట కూర్చుని పిచ్చాపాటీ మాట్లాడుకునే వాడుక.

"కుప్ప నూర్చావు కామాలు యెన్ని గింజలయినైరా గోపయ్యా?" అని అడిగాడు రామసుబ్బయ్య.

"యెన్నైతే యేం సుకం లేదే, గట్టుకి కట్టెలు మోసినట్టు, మనకు మిగిలినై నాలుగు అంకెలు."

"అంతవరకి నయ మనుకోరా. అసలు మిగలకపోతే యేం చేస్తావు?"

"మా చిన్నయ్యది కడుపునిండిన బేరం. పండిన గింజలన్నీ యింట్లో వచ్చి పడతంటే కనపడ్డంలా!" అన్నాడు గోపయ్య.

"అవున్రా. పొలం మక్తాకు చాస్తన్నప్పుడు పండినా పండకపోయినా పొలం వాళ్ళకి అనుకున్నప్రకారం గింజలు కొల

వ్యలసిందేగా! మా సెడు తక్కువ కొలిస్తే వూరుకుంటారా! అందులో యీబసప్తాలన్నీ మనయ్యే" అన్నాడు రామసుబ్బయ్య.

"అవు ననుకో వే చిన్నయ్యా! మాకేమన్నా సొంత పొలాలా పాడా! యిదే ఆశాయె. చేసిన కష్టానికి తగి నన్ని మిగలకపోతే పానం వుసూరు మంటది."

"అదంతా మన ప్రాప్తంరా మేం గూడా గుంటూరు షావుకారుటి రెండెకరాలు చాస్తన్నాంగా. నిరుడు యేమైందనుకున్నావు. వాళ్ళకు కొలవ్వలసిన మక్కొకంటె రెండు బస్తాలు తక్కువ పండి యేడిసింది వాళ్లకు తక్కువ కొలిస్తే వూరుకుంటారా? యేం చాస్తాం! యింట్లోయి రెండు బస్తాలేసి వాళ్ళకు సరి పెట్టాం. జొన్న ముదరిందని కొంచవలి పారేస్తావా? మనం వొగులుకుంటే చేసే వొళ్లు భోలెసుమంది."

"యట్లా వొదులులుకుంటాం లేవే చిన్నయ్యా! వొగుకుని మాబోటోళ్లం యాట్లా బతకాలి? రొండ్లో పనియేమన్నా చేతనవుద్ది గనకనా!"

"అంగుకనే రా వచ్చిన దాంతో తృప్తిపడాలని చెపుతున్నద. ముట్ట ఆరిపోయింది. అగ్గి పెట్టె యివ్వరా?" గోపయ్య గిపంబుడ్డి తెచ్చిపట్టగా రామసుబ్బయ్య ముట్ట వలిగించాడు. గోపయ్య చేతిలో బుడికింద పెడుతూ అన్నాడు. "యేంటో కరువు చిన్నయ్యా? రూపాయి తీసికెళ్తే గోనింల్లోకి గింజలు రావయ్యా! యేనాడైనా వడ్లబస్తా ముప్పయిరూపాయ లమ్మిందా! మీబోటి సొంతపొలాలు వున్నోళ్ళకి పరవాలేదనుకో, మాబోటి సన్నకారు మరీ చచ్చిపోతన్నది"

"కరువని మెల్లిగా అంటావేందిరా! యెముకలు కొరికేస్తంటే! సితపకాలం పితిపబుద్దులు! యనక యీకరువూ యీ రోగాలూ వున్నయ్యా! దాని దుంపతెగ పెళ్లోళ్ళకే దయరోగమే! యనక దాతకగు వొచ్చినప్పుడు రూపాయికి నాలుగు మానికలు బియ్యం యిచ్చారంట! అప్పటికి అదీ కరువే! నేను యారగను మా నాయన చెపుతా వుండేవాడు. నాకు బాగా వూహొచ్చాక రూపాయికి పదహారు. మానికల జొన్నలు నేను మోసుకొచ్చాను. అప్పుడు అంతా జొన్న లేగా తినేది. పండగ పబ్బాలకూ, ముట్టంవచ్చినప్పుడూ బియ్యం తెచ్చివొండేవాళ్లు"



భార్య: "పెళ్లి అయిన కొత్తలో వున్నంతగా మీకు నామీద యిప్పుడు ప్రేమ లేదు. మీరు ఇప్పుడు ప్రతి చిన్న పనీ నాచేతే చేయిస్తున్నారు-మరీను!"

భర్త: "అంత చిన్నపని దగ్గిరనుంచీ ప్రతిదీ నువ్వు చేసుకుపోతుంటే నాకు నీమీద ప్రేమ మరీ ఎక్కువ అవుతుంది. ఆవిషయం ఆలోచించావా మరి?"

# గాలిలో దీపం

అన్నాడు రామసుబ్బయ్య.

"ఆకాలం మళ్లీ వస్తదంటే చిన్నయ్యా?"

"కల్లోవార్త! ఆ కాలం యిక మనం చూడంరా! అప్పుడు ధర్మం మూడు పాదాలమీద నడిచేది. డబ్బు యిచ్చినా పుచ్చుకున్నా నోట్లుండేయీ! ముప్పై యేళ్ళవాడికి మూడేళ్ళపిల్ల! యిప్పుడో మోసాలూ, దగాలూ. పద్దెనిదేళ్ళకే సంతానం ఎత్తుతున్నారు."

"వుండకొండికే కాలం తిరగబడి పోతన్నదిలేవే చిన్నయ్యా! వడ్లమరలూ, కాఫీహోటల్లూ మనకూడా వచ్చినయ్యా!" అని గోపయ్య, చెపుతూవుంటే రామసుబ్బయ్య అడ్డువచ్చి, "అయ్యోరా మన దుంప తెంపుతున్నయ్యి." అన్నాడు "వాటివల్ల వచ్చే చెడ్డగుణాలు అట్టా వుంచు. వడ్లమరవచ్చి యింతమంది నోటికాడ తిండి పడగొట్టిందే చిన్నయ్యా! మా కోటమ్మ దంచిపోతిన్నదంటే నమ్మ. అదివరకి దంపుళ్లోకి పొయ్యి సుకంగా బతికేది. యిప్పుడు యవరు దంపిస్తున్నారు" అన్నాడు గోపయ్య.

"మీ కోటమ్మ వకటేందిరా. వడ్లమర వచ్చాక యింతమంది జీవనాలు పడిపోయినై. గూడెంలో దంపువల్ల యింతమంది బతికేవాళ్ళు. మా యింట్లో మా నానికి అదివరకి అడంగులు వొల్లువంచి దంపుకునేవాళ్ళు. యిప్పుడు దంపూలేదు, గింపూలేదు. మంగలాడ్ని చూసి ఎద్దు పంటినట్టు వడ్లబస్తా పొలేరు నెత్తిన పెట్టి మరకి పంపుతున్నారు. బద్ధకం, సోమరితనం పెరిగిపోయినై"

పత్రిక పట్టుకుని పంతులు వచ్చాడు. అతని అసలుపేరు రమణయ్య. ప్రక్క బజారులో వీధిబడి పెట్టి పిల్లలకు చదువు చెపుతున్నాడు. గోపయ్య యింటిదగ్గరే వాళ్ళ యిలు.

గోపయ్య "రా! పంతులూ!" అంటూ మరో అంకం తెచ్చి పరచగా అతడు కూర్చున్నాడు.

గోపయ్య అన్నాడు. "వడ్లమరోడికి పూపిరాడ్డం లేదంట. వడ్లమరోడు, కాఫీహోటలోడూ యేం పోసుకున్నా పోసుకుంటున్నారు." అని.

"యెంగుకు పోసుకోరూ. మొన్న నేను పొలంనించి వస్తా చూశాను. యక్కడైనా పిల్లలు చిరుతిళ్లు తింటారుగానీ, అదేందో! పెద్దోళ్ళు కూచోని యెద్దుల్లాగా తింటన్నారు! మా రొండోవాడు అదివరకి మూడు పూటలా మూడు కొస్తలు అన్నం తినేవాడు. కాఫీహోటలు మరిగి ఆకలి మందగించి సరిగా అన్నం తింటం మానేశాడు. వాళ్ల తల్లి గోలపెడతంది" అన్నాడు రామసుబ్బయ్య.

పంతులు అన్నాడు. "మన వూరు సంగతేనా! కాఫీహోటళ్ళూ, వడ్లమరలూ, సినిమాలూ మన గ్రామం బస్తీకంటే యేం తీసిపోయింది? ఒక్క దానిలో తప్ప!" అని.

"దేనిలో" అని అడిగాడు గోపయ్య.

"సంపదలో" అన్నాడు పంతులు.

"బలే మాటన్నావు పంతులూ"

"యనకటికి అన్ని లచ్చనాలూ బాగానే వున్నయ్ గాని అయిదోతనం తక్కువన్నాడంట" అని పూర్తిచేశాడు రామసుబ్బయ్య.

"పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు బస్తీనుంచి లాభకరమైనవి తప్ప నష్టదాయకమైనవన్నీ సులువుగా దిగుమతి చేసుకున్నాం." అని పంతులు చెప్పుకుపోతుంటే గోపయ్య అడ్డువచ్చి "లాభకరమైనె అంటే యేంటి పంతులూ?" అని ప్రశ్నించాడు.

"వ్యాపారం గట్రా. సరియైన పాఠశాల వున్నదా అంటే అదీ లేదు. కాఫీ హోటళ్లూ, వడ్లమరలూ, సినిమాలూ వున్నప్పుడు హాస్పటలుగూడా తప్పక వుండాలి. వాటికీ హాస్పటలుకూ అవినాభావసంబంధం! మరి హాస్పటలును దిగుమతి చేసుకోగలిగామా అంటే లేదు. లాభకరమైనవి మినహా అని ముందే చెప్పాగా. ఎలుకలు పెంపుచేసుకున్నవాడు పిల్లికోసం జాగ్రత్తపడాలి. యే కోన్కిస్తాగాడిచేతో చికిత్స చేయించుకుంటే వుపకారంకంటే అపకారమే జాస్తి. అందుకనే మన గ్రామాలు రోగాలతో తులతూగుతున్నవి" అన్నాడు పంతులు.

"నువ్వు చెప్పింది నిజం"

"అందుకే చదువు మూడో నేత్రం అన్నారు. యిక పత్రిక చదివి యినిపించు పంతులూ"

గోపయ్య దీపంబుడ్డి దగ్గర పెట్టగా పంతులు పత్రిక చదవడం మొదలుపెట్టాడు. ఆచార్య వినోబాభావే వుత్తరాదిన, స్వామి రామానందతీర్థ నైజాంలోనూ, శంకరరావుదేవ్ దక్షిణాదిన, భూదానయజ్ఞం చేస్తున్న విషయం, దున్నేవాడిదే భూమి అన్న నినాదాలను గురించి, యెక్కువ పంటను పండించి గవర్నమెంటువారిచేత బహుమతులు పొందిన రైతులను గురించి మొదలైన విషయాన్ని, విపులంగా చదివి వినిపించాడు పంతులు. అవి వింటున్నంతసేపూ స్వప్నజగత్తులో విహరించాడు గోపయ్య.

"పొద్దుపోయింది. తేతపూడి పొలంలో మిరపమొక్కలకి తెగులు పడ్డది. రేపు దీకటితో గుంటూరుపొయ్యి మందు తెచ్చి చల్లాలి" అంటూ రామసుబ్బయ్య లేచి వెళ్లిపొయ్యాడు. అంతటితో పత్రిక మడిచి పంతులుగూడా లేచాడు.

## 3

మర్నాడు ఉదయం గోపయ్య పొలం వెళ్లి సగం గడ్డి అమ్మి, సగం గడ్డి గొడ్ల మేతకు యింటికి చేరుద్దామని అనుకుంటూవుండగా పద్మనాభయ్యగారి నౌకరువచ్చి, "అయ్యగారు నిన్ను సవారి బండికట్టుక రమ్మన్నారు. అడంగులు యినిగల్ల యెత్తారంట" అని చెప్పాడు.

పద్మనాభయ్యగారు మంచి మోతుబరులు. వారికి యితర వూళ్లలోగాని ఆ వూళ్ళోగాని మొత్తం డెబ్బైయనభై యకరాల భూమివున్నది. పైన వడ్డీ వ్యాపారంగూడా కొంతవున్నది. పద్మనాభయ్యగారు ట్రైనింగు ప్యాసై, వెనక కొన్నాళ్లు టీచరుపని చేసి విరమించారు. వారి కుమారుడు గుంటూరులో యేదో వుద్యోగం చేస్తున్నాడు. వారు మొదటినుంచీ పొలాలన్నీ మక్తాకు యివ్వడమే వాడుక. గోపయ్య పదేళ్ళబట్టీ వారి పొలం నాలుగెకరాలు చేస్తున్నాడు. గోపయ్యకు వేరే ఆస్తి యేమీ లేదు. అదే జీవనం. వ్యవసాయం లేనప్పుడు బాడుగతోలాడు.

(43-వ పేజీ చూడండి)

"ఇద్దరు యజమానులకు సేవ చేయవలసి వస్తే దాని అంత కష్టం అదే కానీ, మరొకటి లేదురా బ్రదర్!"

"అవును. ఇద్దరు పెళ్లాల మొగుడుగా మన మిత్రుడు పడుతున్న పాట్లు చూస్తూనే వున్నాంగా!"

# గాలిలో దీపం

(22-వ పేజీ తరువాయి)

పద్మనాభయ్యగారి మాటంటే గోపయ్యకు సుగ్రీవాజ్ఞ. వారి ఇంట్లో యే మంచి చెడ్డ వచ్చినా పురుడు మొదలుకుని, పెళ్లి వరకూ, యితడు వెళ్లి చాకిరీ చెయ్యవలసిందే. ఒకసారి యేమయిందంటే, ఆవూళ్లో దొంగల హడావిడి జాస్తీగా వున్నది. పద్మనాభయ్యగారు గోపయ్యను వారి ఇంట్లో పడుకోబెట్టుకున్నారు. గోపయ్యది ఎండకు ఎండి, వానకు తడిసి బిగిసినశరీరం. కర్రపుచ్చుకుంటే పదిమందికి జవాబు చెప్పగలడు. ఆ సందర్భంలో దొంగలకూ అతనికీ జరిగిన ఘర్షణలో గోపయ్య కుడి భుజంమీద బలమైన గాయం తగిలింది. అది మానేటప్పటికి నెలరోజులు పట్టింది. యిప్పటికీ భుజంమీద ఆమచ్చ కనిపిస్తూనే వుంటుంది.

గోపయ్య నౌకరు తెచ్చిన వర్తమానం వినగానే ఇంటికి పంచకప్పుకుని కట్టి వుంచిన వంపుడు కర్రలను తీసి సవారి బండి కట్టి తోలుకెళ్ళాడు. తిరిగి రెండు రోజులకు గాని యింటికి రాలేదు. వచ్చినతర్వాత తన పనులు చూసుకున్నాడు.

## 4

మూడు మాసాలు గడిచినవి. అది వైశాఖ మాసం. ఏరోపౌర్ణమి దాపులోకి వస్తూవుంది. దేశానికి రైతు, వచ్చే సాలు కొత్త పంటను అందివ్వడానికి పొలం పనులు ప్రారంభించే రోజులవి. కడుపులో చల్ల కదలకుండా నీడపట్టున కూర్చునే సుకుమారులందరికీ ఆహారం సమకూర్చడానికి కర్షకుడు నడుంకట్టే రోజులవి.

గోపయ్య ఆ యేడు పొలాన్ని బాగా బలపర్చ దలుచుకున్నాడు. అధికోత్పత్తి చేసి కొందరు రైతులు గవర్నమెంటువారి వల్ల బహుమతులు పొందిన విషయం, ఆనాడు పత్రికలో వార్త విన్నప్పటినించీ గోపయ్య మనస్సు అదనుకోసం కోడెదూడలా గంతులు వేస్తున్నది. యెక్కువ పండించి తానుమాత్రం యెందుకు బహుమతి పొందకూడదు? తానేం అసమర్థుడా? వ్యవసాయంలో మదుపులన్నీ తనకు తెలుసునాయె. ఒకవేళ బహుమతి రాకపోయినా తనకు వచ్చే నష్టమేముంది? చేసిన కష్టం వారా, పెట్టిన బలంవారా పొలం యెట్లయినా యెక్కువ పండితీరుతుంది గదా. ఆ గింజలు అమ్మి, తెచ్చిన బాకీ తీర్చుకోవచ్చు. యిట్లా ఆలోచించుకుని, గోపయ్య కోమటి గురవయ్యదగ్గర పంటకళ్ళాల్లో యిచ్చేటట్టు మాట్లాడుకుని, వంద రూపాయలు అప్పు తెచ్చి, తన దొడ్లో యెరువు గాక, ఇంకా యితరచోట్ల నైమట్టి కొన్నాడు. ఏరోపౌర్ణమి లోపుగానే పొలం పనులన్నీ పూర్తి కావాలి గనక మంచిరోజు చూసి నాలుగైదు రోజుల్లో పొలానికి నైమట్టి తోలడం ప్రారంభించాలనుకున్నాడు.

బ్రెపడ్డకు వాతం చెయ్యగా వుప్పర మంత్రాలను పిలుచుకువచ్చి కాయం పెట్టించి, ఆ సాయంత్రం బ్రాహ్మడి యింటికి వెళ్ళి పొలంలో మట్టి తోలడానికి మంచిరోజెప్పుడో అడగ్గా రేపే మంచిరోజని చెప్పాడు. గోపయ్య అడిగి యింటికి వచ్చేటప్పటికి చీకటిపడ్డది. తాను వేకువఝామునే పొలంలోకి బండి కట్టాలి. అతడు ఆదరా, బాదరా దీపంబుడ్డి పట్టుకెళ్ళి ఇంటి యెదురుగా చెట్టుక్రింద విడిచిన బండికి గందెన పెడుతున్నాడు. అతడు గందెన పెడుతున్నాడన్నమాటే గాని అతని కళ్లకు పండి ఒరిగిపోయిన వరిచేలూ, కళ్ళంలో కళ్ళుతిరిగే ధాన్యం రాసులూ కనిపిస్తున్నవి. ఒకవైపున గందెన పెట్టడం కాగా, రెండోవైపు చక్రం వూడదీసి ఆముదంలో ముంచిన నారతడపలు యిరుసుకు చుడుతున్నాడు. చెట్టుమీద తీతువపిట్ట కూస్తున్నది.

ఇంతలో పద్మనాభయ్యగారి నౌకరు వచ్చాడు. గోపయ్య అతణ్ణిచూసి ఖంగారు పడ్డాడు. వేకువఝామునే పొలం వెళ్ళవలసిన బండిని కొంపతీసి యే చుట్టాల యింటికైనా కట్టమని కబురురాలేదు కద; అనుకుంటూ "యేం సీతయ్యా! పనిమీద వొచ్చావు ?" అని అడిగాడు.

గాలికి బుడ్డిదీపం పెద్దదైంది. "అయ్యగారు నిన్ను పొలంలో మట్టి తోలద్దన్నాడు." అన్నాడు సీతయ్య.

"ఎందుకని ?" అని అడిగాడు నిశ్చేష్టుడై గోపయ్య.

"అయ్యగారు యిక నిన్ను పొలం చెయ్యవొద్దని చెప్పిరమ్మన్నారు." అన్నాడు సీతయ్య.

ఆ మాటలు వినేసరికి గోపయ్యకు తల తిరిగి బ్రహ్మాండం తలకిందైనట్లయింది. శిలాప్రతిమలా నిలబడిపొయ్యాడు. ★


## అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు. (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేరదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)



224 Pages 7 th Edition

**300 MODEL LETTERS**

in Money's Model Letter - Writer & Business Correspondence.

Price. Rs. 1—8—0. Postage 0—8—0

**A. S. MONEY & Co.,**

14, Sambier St., Madras-1